


# పిలాతు భార్య

**దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక !**

ప్రభువు ! పరిశుద్ధ గ్రంధములో చాలా మంది వ్యక్తులను, మన జీవితాలను సరిచేయడం కోసం వుంచడం జరిగింది . వారిలోని మంచిని గ్రహించి చెడుని విడిచిపెట్టవలసిన భాద్యత మనమీద వుంది . యేసుక్రీస్తు వారు మనకోసం పడ్డ శ్రమలను అర్ధం చేసుకోవటం అందరికి సాధ్యమయ్యే పని కాదు .ఆ శ్రమలను అర్ధం చేసుకోవాలంటే అప్పటి వారి జీవితాలను లోతుగా ధ్యానించడం అవసరం. అలాంటి వారిలో ఒకరు పిలాతు భార్య .

పిలాతు భార్య గురించి మత్తయి 27:19 లో మాత్రమే గమనించగలము . అది కూడా ఒక్క 19 వ వచనములో మాత్రమే. పిలాతు భార్య పేరు బైబిల్ పండితుల అంచనా ప్రకారము క్లాదియా ప్రొకుల. ఈమె అగస్టస్ యొక్క మనవరాలు అని వింటున్నాము .పరిశుద్ధ గ్రంధములో చాల మంది స్త్రీలు ఉన్నపటికీ పిలాతు భార్య మాత్రం ప్రత్యేకం. ఎందుకంటే ఈమెలో కలిగిన ప్రత్యేక లక్షణాలు ................అనగా !

మత్తయి 27:19

అతడు న్యాయపీఠముమీద కూర్చుండి యున్నప్పుడు అతని భార్య నీవు ఆ నీతిమంతుని జోలికి పోవద్దు; ఈ ప్రొద్దు ఆయనను గూర్చి నేను కలలో మిక్కిలి బాధపడితినని అతని యొద్దకు వర్తమానము పంపెను.

**కల కనుట** : దేవుడు, అయన యెడల భయముభక్తి కలవారితో కలల ద్వారా మరియు దర్శనాల ద్వారా మాట్లాడే వారు. (హెబ్రీ1:1) .యేసుక్రీస్తు వారు పడబోయే శ్రమలను దేవుడు పిలాతు భార్యకు కలలో చూపించాడు అంటే ఆమె దేవుని యెడల భయము భక్తి కలిగిన స్త్రీ అని మనము ఒప్పుకోవాలి.




**నీతిమంతుడు అని ఒప్పుకుంది :** యేసుక్రీస్తు వారి దగ్గర స్వస్థత పొంది, ఎన్నో మేలులు పొందిన వారు మరియు 3 1/2 సంవత్సరములు ఆయన శిష్యులుగా వెంబడించిన వారు సైతం ఆయన శ్రమల కాలములో ఆయన నీతిమంతుడు అని సాక్ష్యం ఇవ్వలేక పోయారు. కాని పిలాతు భార్య, శిక్ష విధించబోయే గవర్నర్(పిలాతు)కు సైతం యేసుక్రీస్తు నీతిమంతుడు అని సాక్ష్యం ఇచ్చింది

**వర్తమానము పంపింది :**

న్యాయపీఠము మీద కూర్చుండియున్నప్పుడు ఆమె వర్తమానము పంపించింది .ఇది చాలా ధైర్యంతో కూడుకున్న పని. గవర్నర్ ని ఎదిరించినందుకు ఆమెకు మరణ శిక్ష కూడా విధించే హక్కు ,అధికారము ఉంది అయినా ఆమె యేసు క్రీస్తు నీతిమంతుడు అని సాక్ష్యం ఇవ్వడం కోసం చావడానికి కూడా సిద్ధపడింది అని అర్ధం.

**మిక్కిలి భాధపడింది : యేసుక్రీస్తు వారు** కళ్ళముందు శ్రమను అనుభవిస్తు వుంటే పారిపోయిన శిష్యులను చూస్తున్నాము .........భాదపడిన వారిని చూస్తున్నాము.......హేళనచేస్తున్నవారిని చూస్తున్నాము ........**కాని కలలో ఆయన శ్రమను చూచి మిక్కిలి భాదపడిన వ్యక్తిగా ఒక్క పిలాతు భార్యను మాత్రమే చూడగలము.**

**భర్త ఎక్కడ తప్పు చేస్తాడో అని హెచ్చరిక చేసింది :** అతని భార్య నీవు ఆ నీతిమంతుని జోలికి పోవద్దు అని తన భర్త ఎక్కడ తప్పు చేస్తాడో అని ధైర్యముగా హెచ్చరించింది. ఈ కాలములో ఎంత మంది స్త్రీలు తమ భర్తలు చేసే తప్పులుని ధైర్యముగా ఖండిస్తున్నారు?

యేసుక్రీస్తు శ్రమలకు సాక్షి : యేసుక్రీస్తు వారు పడబోయే శ్రమలను గూర్చి సాక్ష్యమిచ్చినట్టుగా మనము ఆమె చెప్పిన మాటలలో గమనించవచ్చు .

బైబిలు చరిత్రలో యేసుక్రీస్తు వారి గురించి ఏ స్త్రీ భాధపడినట్లుగా మనము చూడలేదు. ఒక అన్య స్త్రీ యేసుక్రీస్తుతో ప్రత్యక్ష సంబంధము లేకపోయినప్పటకి అయన గురించి విన్న మాటలను బట్టియో లేక దేవుడు కల ద్వారా మాట్లాడినప్పుడు ఆమె భాధపడటం అది కూడా మిక్కిలి భాధపడటం ఆమెకే సొంతం.యేసుక్రీస్తు సిలువ

మోస్తున్నప్పుడు ఆయనను వెంబడిస్తూ ఏడ్చిన స్త్రీలు ఆయనతో ప్రత్యక్ష సంభందం కలవారు, ఆయనను వెంబడిస్తూ ఆయన సేవలో పాలి భాగుస్తులైన వారు.వారిలో తమా ఆస్తితో ఉపచారము చేసిన స్త్రీలు కూడా ఉండవచ్చు. అయితే పిలాతుభార్య యేసుక్రీస్తుని చుచినట్లుగా, మాట్లాడినట్లుగా,వెంబడించినట్లుగా వాఖ్యాధారం లేదు.

అరిమతయి యోసేపు అడిగిన వెంటనే క్రీస్తు దేహాన్ని ఎలాంటి నియమాలు లేకుండా పిలాతులాంటి క్రూరుడు,దుర్మార్గుడు,అహంకారి,అధికారదాహం కలిగినవాడు ఇచ్చాడంటే ఆశ్చర్యమే. బహుశా పిలాతుభార్య వ్రాసిన ఉత్తరము అప్పటికి పిలాతుమధిలో పనిచేసిందేమో.

పిలాతు భార్య జీవితాన్ని ధ్యానించి మనము ఎంతో కొంత నేర్చుకోవాలి. ఇంకా అనేక మర్మములు ఆమె జీవితమును ధ్యానించిన వారికి దేవుడు బయలుపరిచి ఆత్మీయముగా ఉన్నత స్థితిలో నిలపాలని ప్రార్థిస్తూ ......! ఆమెన్ !